జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 18 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 8



## క్రీడలతో భవిష్యత్తు బంగారు బాటలోకి...

- ఐటిడిఏ ప్రాజెక్టు అధి కారి రాహుల్



**భద్రాచలం , అక్టోబర్ 17, ప్రజా జ్యోతి:** క్రీడలలో గెలుపు–ఓటములు సహజమని, గెలుపొందిన క్రీడాకారులు జిల్లా మరియు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకాలు సాధించి భద్రాచలం ఐటిడిఏకు మంచి పేరు, ప్రతిష్ఠ తీసుకురావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నాడు దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో డివిజన్ స్థాయి

మిగతా 2 లో...



## మత్తు వ్యసనాలపై... రోహిత్ 'చైతన్యం'

3 లో..

- మత్తు వ్యసనాలకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమానికి శ్రీకారం
- "చైతన్యం" పేరుతో జిల్లా ఎస్పి రోహిత్ రాజు వినూత్న కార్యక్రమం
- యువతను మత్తు చెర నుండి బయటకు తేవాలన్నదే లక్ష్యం
- ప్రజల భాగస్వామ్యంతో నడుస్తున్న చైతన్య యాత్ర
- జిల్లా వ్యాప్తంగా నెలరోజులపాటు కార్యక్రమం

జిల్లా యువతను మత్తు వ్యసనాల చెర నుండి రక్షించి, చైతన్యవంతమైన ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలన్న ఆలోచనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక వినూత్నమైన ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. డ్రగ్స్ వినియోగం, విక్రయం, సరఫరా, వ్యసనాలపై సామాజిక ప్రతిఘటనను నెలకొల్పడమే ప్రధాన లక్ష్యంగా 'చైతన్యం' అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిని కేవలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రచార కార్యక్రమంగా కాకుండా.. ప్రజల భాగస్వామ్యంతో మత్తు వ్యసనాలపై పోరాట ఉద్యమంగా నిలపాలన్న దిశగా చర్యలు చేపడుతున్నారు.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## అరణ్యం.. నుండి జనంలోకి ...



- 208మంది మావోయిస్టులు లొంగుబాటు
- మావోయిస్టు అగ్రనేత రూపేష్ లొంగుబాటు
- లొంగిపోయిన మావోయిస్టులో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు
- 153 కు పైగా ఆయుధాలను పోలీసులకు అప్పగింత

**చర్ల, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ లో శుక్రవారం జగదల్పూర్ లో జరిగిన నక్సల్ వ్యతిరేక ప్రచారం భారీ విజయాన్ని సాధించింది. ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి

మిగతా 2 లో...

## దేశమే మనవైపు చూస్తుంది

- ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ నెంబర్ వన్
- టన్ను రేటు రూ. 25వేలు రావాలని నా కోరిక
- ప్రపంచవ్యాప్తంగా మంచి విత్తనం ఎక్కడున్న అది మన ఆయిల్ ఫేడ్ లో ఉండాలి
- రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూమి ఆయిల్ ఫామ్ పంటకు అనుకూలంగా ఉంది
- 120 టన్నుల కెపాసిటీతో సిద్దిపేట ఫ్యాక్టరీ సిద్ధం
- త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు.... రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- రైతులకు ఆర్థిక స్థిరత్వం కలిపించే దిశలో మరో అడుగు పడింది... స్థానిక ఎమ్మెల్యే జారే
- ఆయిల్ ఫామ్ రైతులకు అండగా ప్రభుత్వం ఉంది.. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి
- ఆధునిక పద్ధతుల్లో ఆయిల్ ఫామ్ సాగు... ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**అశ్వారావుపేట, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి :** ఆయిల్ ఫామ్ సాగులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని దేశమే మన వైపు చూసేలా రైతులు పామాయిల్ పంటను పండిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమైక్య లిమిటెడ్ ఆధ్వర్యంలో మండలంలోని నారంవారిగూడెం గ్రామంలో ఆధునిక పద్ధతిలో ఆయిల్ ఫామ్ విత్తన నాటింపు, రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డితో కలిసి పాల్గొని ఆయిల్ ఫామ్ విత్తనాలను నాటారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ మంచి ఆయిల్ ఫామ్ విత్తనం ఉంటే అది తెలంగాణ ఆయిల్ ఫేడ్ లో ఉండాలని, మంచి విత్తనం ద్వారానే రైతు బాగుపడే అవకాశం ఉందని ఖర్చుకు వెనకాడ వద్దన్నారు. భవిష్యత్తులో మన నర్సరీలలో నకిలీ మొక్క బయటకి వెళ్ళకూడదని, అందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని అధికారులకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ పంటకు 20 లక్షల ఎకరాల భూమి అనుకూలంగా ఉందని, 3 సంవత్సరాలలో 10 లక్షల ఎకరాలు లక్ష్యంగా చేసుకొని, రైతులు సాగు చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయిల్ ఫేడ్

మిగతా 2 లో...

## క్రీడలతో భవిష్యత్తు బంగారు బాటలోకి...

(మొదటి పేజీ తరువాయి...)

గిరిజన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తాము ఇష్టపడిన క్రీడలలో పాల్గొని తమ భవిష్యత్తును బంగారు బాటలో నడిపించుకోవాలని, క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అవసరమైన సహాయం అందిస్తామని రాహుల్ తెలిపారు. క్రీడలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు తమలోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసుకొని ప్రతిరోజూ చదువుతో పాటు తాము కోరుకున్న క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రమం తప్పకుండా సాధన చేయాలని సూచించారు. లక్ష్యం సాధించే వరకు విశ్రమించరాదని, ఓటమి చెందినంత మాత్రాన నిరుత్సాహపడక గెలుపు దిశగా కృషి చేయాలని ప్రోత్సహించారు. తరువాత ఆయన విద్యార్థులతో కలిసి టెన్నికాయిట్ మరియు వాలీబాల్ క్రీడలు ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ డివిజన్ స్థాయి క్రీడల్లో 250 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, పీఈటీలు వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, పాఠశాల హెచ్ ఎంలు సోమశేఖర్, నరసింహారావు, శ్రీనివాసరావు, క్రీడల సెక్రటరీ వసంత్, పీడీలు హరికృష్ణ, వెంకటేశ్వర్లు, జయ, పీఈటీలు వెంకటేశ్వర్లు, బాబురావు, పార్వతి, ఉపాధ్యాయులు హనుమంతు, లక్ష్మణరావు, సర్వేశ్వరరావు, రాజు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ట్రాలీలు ఢీ.. డ్రైవర్ మృతి




**టేకులపల్లి, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** వెంకట్యా తండా స్టేజి వద్ద మహేంద్ర బొలెరో పికప్, అశోక్ లేలాండ్ ట్రాలీలు ఎదురెదురుగా వస్తున్న రెండు ట్రాలీలు ఢీకొనడంతో డ్రైవర్ నాగరాజు మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేషనల్ హైవే 930పి రహదారిపై ఎదురెదురుగా వేగంగా వచ్చి ఢీకొట్టడంతో మహేంద్ర బొలెరో పికప్ క్యాబిన్‌లో డ్రైవర్ నాగరాజు ఇరుక్కుని మరణించాడు అని తెలిపారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఇరు వాహనాలను రెండు పక్కకు జరిపి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూశారు.

## దేశమే మనవైపు చూస్తుంది

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులకు ప్రజాప్రతినిధులకు రైతులకు సూచించారు. రైతులు ఎంత పంట పండించిన ఇబ్బంది లేదని సిద్దిపేటలో 120 టన్నుల క్రస్సింగ్ కెపాసిటీతో ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయిందని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారన్నారు. పచ్చదనం పెరగడంతో అశ్వారావుపేట, దమ్మపేట మండలాల వాతావరణం అనుకూలంగా మారిందని మలేషియా వాతావరణాన్ని తలపిస్తుందన్నారు. రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చే ఆయిల్ ఫామ్ పంటపై పూర్తి అవగాహన పెంచుకొని అంతర పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టి అదనపు ఆదాయాన్ని పొందాలన్నారు. ఆయిల్ ఫామ్ కు సంబంధించి తయారయ్యే ప్రతి ఉత్పత్తికి అనుబంధ రంగాలు ద్వారా అనేక సంస్థలు రానున్నాయన్నారు. ఆయిల్ ఫామ్ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయిల్ ఫేడ్ రంగాన్ని అనేక విభాగాలుగా వేరుచేసి ప్రతి విభాగానికి సమర్థవంతమైన అధికారులను చైర్మన్ రాఘవరెడ్డి నియమించారన్నారు.

- **రైతులకు ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశలో మరో అడుగు పడింది.. స్థానిక ఎమ్మెల్యే జారే**

ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ఈరోజు నాటుతున్న విత్తనాల ద్వారా ఆర్థిక స్థిరత్వం కలిపించే దిశలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మరో అడుగు వేసిందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఆయిల్ ఫామ్ పంటలో అత్యాధునిక అంతర పంటలు వేయడం ద్వారా రైతులు ఆత్మవిశ్వాసంతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. మన ప్రాంతాన్ని ఆయిల్ ఫామ్ రంగంలో అభివృద్ధి చేసుకోవడం వలన వచ్చే రోజుల్లో 5 వేల నుండి 10వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. గతంలో నర్సరీలు అంటే ఆంధ్రప్రదేశ్లోని కడియం గుర్తొచ్చేదని నేడు అశ్వారావుపేట ఉద్యానవన పంట ల నర్సరీలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అశ్వారావుపేట నియోజకవర్గం హార్టికల్చర్ హబ్ గా మారిందని త్వరలో రైతుల సహకారంతో మరింత ఉత్తమంగా తీర్చిదిద్దుతామన్నారు. హార్టికల్చర్ అగ్రికల్చర్ రంగాలను అధునాతన పద్ధతుల ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ మరింత విస్తరించే లక్ష్యంతో ముందుకు సాగుతామన్నారు.

- **ఆయిల్ ఫామ్ రైతులకు అండగా ప్రభుత్వం ఉంది .. డాక్టర్ మట్టా రాగమయి...ఎమ్మెల్యే సత్తుపల్లి**

ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అంతర పంటలను సాగు చేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ రైతులకు మంచి ధర వచ్చేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారన్నారు.



- **ఆధునిక పద్ధతుల్లో ఆయిల్ ఫామ్ సాగు... ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**

రాష్ట్రంలోని ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు ఆధునిక పద్ధతుల్లో ఆయిల్ ఫామ్ ను సాగు చేస్తున్నారని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ విప్లవం త్వరలోనే రాబోతుందని, ఇప్పటికే రాష్ట్రంలో 10,500 మంది రైతులు ఆయిల్ ఫామ్ పంట ఫలాలను పొందుతున్నారన్నారు. 15 లక్షల విత్తనాలతో సుమారు 22 వేల ఎకరాల విస్తీర్ణంతో నూతనంగా ఆయిల్ ఫామ్ సాగుకు అంచనా వేశామని కానీ ఇంకా 15 లక్షల విత్తనాలు అవసరం అయ్యేలా ఉన్నాయన్నారు. ఆయిల్ ఫామ్ పంటపై అధ్యయనం చేస్తూ ఎప్పటికప్పుడు కొత్త వంగడాలపై అంచనా వేస్తూ రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఆయిల్ ఫామ్ అభివృద్ధిలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సహకారం మరువలేనిదని నిత్యం రైతు సంక్షేమమే కోరుకునే తుమ్మల మన వ్యవసాయం, మన ఆయిల్ ఫేడ్, మన ఆర్టికల్చర్ అనే నినాదంతో పని చేయాలని సూచించారన్నారు. రైతులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించుకునేలా త్వరలోనే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పామాయిల్ రైతు సంఘాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఎండి శంకరయ్య, ఆయిల్ ఫేడ్ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, జిఎం సుధాకర్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, ఆయిల్ ఫెడ్ ఓఎస్ డి అడపా కిరణ్ కుమార్, వ్యవసాయ కళాశాల డీన్ హేమంత్ కుమార్, నాచారం పిఎసిఎస్ అధ్యక్షులు ఎర్ర రాఘవరావు, పలువురు రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అరణ్యం.. నుండి జనంలోకి ...

(మొదటి పేజీ తరువాయి...)

శ్రీ విష్ణు దేవ్ సాయి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన సమగ్ర నక్సల్ వ్యతిరేక విధానం ఈ ప్రాంతంలో శాశ్వత శాంతికి బలమైన పునాది వేసింది. పోలీసులు, భద్రతా దళాలు, స్థానిక పరిపాలన, సామాజిక సంస్థలు అప్రమత్తమైన పౌరుల సమన్వయ ప్రయత్నాల ద్వారా, హింస సంస్కృతిని వదిలి అభివృద్ధి కోసం ఉత్తర బస్తర్ లోని అబుజ్ మద్ ప్రాంతంలో, 208 మంది మావోయిస్టు క్యాడర్లు తమ ఆయుధాలను అప్పగించి జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. వీరిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన క్యాడర్లు 153 ఆయుధాలతో పాటు పోలీసులకు లొంగిపోయారు. ఈ చారిత్రాత్మక చొరవకు మావోయిస్టు సంస్థ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డి కె ఎస్ జెడ్ సి ) సీనియర్ నాయకుడు రూపేష్ అలియాస్ సతీష్ అలియాస్ అసనా నాయకత్వం వహించారు. ఆయన ఇప్పుడు సంస్థ నుండి విడిపోయి శాంతి అభివృద్ధి మార్గంలోకి తిరిగి వచ్చారు. ఒకప్పుడు మావోయిస్టు సంస్థకు ప్రతినిధిగా దక్షిణ బస్తర్ లో చురుకైన ప్రముఖ వ్యక్తిగా ఉన్న రూపేష్ ఆయుధాలను వదులుకుని శాంతి మార్గాన్ని ఎంచుకున్నాడు. లొంగిపోయే సమయంలో,





రూపేష్ ఇలా అన్నాడు "ఇప్పుడు మనం పోరాడాలని కోరుకోవడం లేదు, మనం బ్రతకాలని కోరుకుంటున్నాము. ముందుగా మనల్ని మనం కాపాడుకోవాలి, మన కుటుంబాలను కాపాడుకోవాలి. తిరిగి రావాలనుకునే స్నేహితులను రానివ్వండి – ఇప్పుడు అడవి కాదు, సమాజం మనల్ని పిలుస్తోంది "అని అన్నారు. రూపేష్ నుండి ఈ సందేశం వచ్చిన తర్వాతే వందలాది మంది మావోయిస్టు కార్మికులు తమ ఆయుధాలను విడిచిపెట్టాలని నిర్ణయించుకున్నారు.153 ఆయుధాలు పోలీస్ లకు అపోసగించారు

- **లొంగిపోయిన నక్సలైట్లు అప్పగించిన ఆయుధాలు :**

19 ఏకే-47 రైఫిల్స్,ఒక ఇన్సాస్ ఎల్ ఎంజి,23 ఐ యెన్ ఎస్ ఏ ఎస్ రైఫిల్స్,17 ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్, 4 కార్బైన్లు,36 .303 రైఫిల్స్,11 బి జి ఎల్ లాంచర్,41 సింగిల్ షాట్ గన్, ఒక పిస్టల్ ఈ ఆయుధాలతో పాటు, అబుజ్మద్ లోని అంతర్గత నక్సల్ రహస్య స్థావరాల మ్యాప్ మరియు సంస్థ నిర్మాణం గురించి సమాచారాన్ని కూడా పోలీసులకు అందజేసారు.

- **రూపేష్ ప్రయాణం వనం వీడి జనంలోకి :**

దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డి కె ఎస్ జెడ్ సి ) సమన్వయకర్తగా రూపేష్ అనేక సంవత్సరాలుగా చురుకుగా ఉన్నాడు. అతను అనేక నక్సలైట్ కార్యకలాపాలను నిర్వహించాడు కానీ గత కొన్ని నెలలుగా అతను సంస్థ దిశ అంతర్గత హింస గురించి ప్రశ్నలు లేవనెత్తాడు.

లొంగిపోయే సమయంలో రూపేష్ మాట్లాడుతూ "మనం ఎవరికోసం పోరాడామో ఇప్పుడు మాకు వ్యతిరేకంగా మారారు. సమాజంతో సంబంధం లేకుండా అడవిలో జీవించడం ఇక పరిష్కారం కాదు "అని అన్నారు .

- **నక్సలైట్లకు గులాబీలతో స్వాగతం:**

లొంగిపోయిన తరువాత, మాంఝీ-చలాకీ సంఘం 208 మంది నక్సలైట్లను తమ గ్రూప్ లోకి ఆహ్వానించింది. లొంగిపోయిన నక్సలైట్లకు సంఘం నాయకులు గులాబీలతో స్వాగతం పలికారు. లొంగిపోయిన నక్సలైట్లందరికీ పునరావాస విధానం కింద ఉపాధి, గృహనిర్మాణం ఆర్థిక సహాయం అందించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.శుక్రవారం సీనియర్ మావోయిస్టులు కూడా లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఒక సి సి ఏం స్థాయి కేడర్, నాలుగు డీకే ఎస్ జెడ్ సి కేడర్,ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 21 మంది డి వి సి ఏం , 62ఏ సి ఏం , 98 మంది పార్టీ సభ్యులు, 22 మంది పి ఎల్ జి ఏ ఆర్ పి సిసభ్యులు ఉన్నారు. వీరిలో రూపేష్, రాణిత, భాస్కర్, రాజు సలాం, రతన్, మీనా, ప్రసాద్ వంటి సీనియర్ మావోయిస్టులు కూడా ఉన్నాయి. దక్షిణ బస్తర్ తదుపరి సరిహద్దు అబుజ్మద్ నుండి నక్సలైట్లు లొంగిపోయిన తర్వాత, ఉత్తర బస్తర్ దాదాపు నక్సలైట్లు లేని ప్రాంతంగా మారిందని భద్రతా సంస్థలు తెలిపాయి. ఇప్పుడు ఆపరేషన్ దృష్టి దక్షిణ బస్తర్ పై ఉంటుంది అని అక్కడ నక్సలైట్ సంస్థలోని కొన్ని మిగిలిన వర్గాలు చురుకుగా ఉన్నాయి అని అన్నారు . "ఛత్తీస్ గఢ్ లో నక్సలిజాన్ని అంతం చేయడంలో ఇది ఒక చారిత్రాత్మక మైలురాయి." అని డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ అన్నారు .రెడ్ టెర్రర్ నుండి అభివృద్ధి వరకు రూపేష్ అతని సహచరుల లొంగుబాటు కేవలం ఆయుధాల లొంగుబాటు కాదు అని ఆలోచనలో మార్పుకు ఒక ఉదాహరణ అని దశాబ్దాలుగా నక్సలిజంతో నాశనమైన బస్తర్ అక్కడ తుపాకుల బదులుగా వ్యవసాయం, విద్య అభివృద్ధి చెందుతాయి అని అధికారులు అన్నారు . ఈ కార్యక్రమంలో ఏడీజీ (నక్సల్ ఆపరేషన్స్) వివేకానంద సిన్హా, సీఆర్ పీ ఎఫ్ బస్తర్ రేంజ్ ఇన్ చార్జ్, కమిషనర్ దోమన్ సింగ్, బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పి., కలెక్టర్ హరిస్ ఎస్., బస్తర్ డివిజన్ లోని అన్ని పోలీసు సూపరింటెండెంట్లు, సీనియర్ అధికారులు సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మత్తు వ్యసనాలపై... రోహిత్ 3 లో.. 'చైతన్యం'

**జిల్లా యువతను మత్తు వ్యసనాల చెర నుండి రక్షించి, చైతన్యవంతమైన ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలన్న ఆలోచనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక వినూత్నమైన ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. డ్రగ్స్ వినియోగం, విక్రయం, సరఫరా, వ్యసనాలపై సామాజిక ప్రతిఘటనను నెలకొల్పడమే ప్రధాన లక్ష్యంగా 'చైతన్యం' అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిని కేవలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రచార కార్యక్రమంగా కాకుండా.. ప్రజల భాగస్వామ్యంతో మత్తు వ్యసనాలపై పోరాట ఉద్యమంగా నిలపాలన్న దిశగా చర్యలు చేపడుతున్నారు.**

- మత్తు వ్యసనాలకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమానికి శ్రీకారం
- "చైతన్యం" పేరుతో జిల్లా ఎస్పి రోహిత్ రాజు వినూత్న కార్యక్రమం
- యువతను మత్తు చెర నుండి బయటకు తేవాలన్నదే లక్ష్యం
- ప్రజల భాగస్వామ్యంతో నడుస్తున్న చైతన్య యాత్ర
- జిల్లా వ్యాప్తంగా నెలరోజులపాటు కార్యక్రమం

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

దీంతో ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రజాదరణ లభించే అవకాశముంది. మత్తు పదార్థాల వలన యువత భవిష్యత్తు చీకటిలోకి నెట్టబడుతుందనే ఆందోళనతో, రోహిత్ రాజు నేతృత్వంలోని భద్రాద్రి పోలీస్ వ్యవస్థ ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు నెలరోజులపాటు జిల్లా వ్యాప్తంగా కొనసాగించనుంది.

### భవిష్యత్తుపై.. మత్తు వ్యసనం

గత కొంత కాలంగా జిల్లాలో మత్తు వ్యసనాలు ఒక దాచిన సామాజిక వ్యాధిగా రూపుదిద్దుకుంటున్నాయి. గంజాయి, టాబ్లెట్లు, మత్తు ఇంజెక్షన్లు, 'పాన్ మసాలా' రూపంలో దాగి ఉన్న కెమికల్ మిశ్రమాలు వీటన్నింటి వినియోగం చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. దీని మాయలో పడిన కుటుంబాలు చీకటిలో మునిగిపోతున్నాయి. ప్రత్యేకంగా ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయి విద్యార్థులు ఆసక్తి పేరుతో మొదలుపెట్టి, తర్వాత వ్యసనపు చెరలో చిక్కుకుంటున్నారు. చిన్న వయసులో తాత్కాలిక ఉల్లాసం కోసం మొదలైన ఈ అలవాటు క్రమంగా ఆరోగ్యం, చదువు, కుటుంబ బంధాలను పూర్తిగా ధ్వంసం చేస్తోంది. తక్కువ వయస్సులో ఉన్న యువకులు స్నేహితుల ప్రభావంతో, సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ వీడియోలతో, "కూల్ గా కనిపించాలనే" ఫ్యాషన్ మైండ్ సెట్ తో మత్తు పదార్థాలను ప్రయత్నిస్తున్నారు. ఇది తర్వాత నేరాల దారికి, ఆత్మహత్యల దారికి నెడుతోంది. పోలీస్ రికార్డులు చెబుతున్నట్లు, జిల్లాలో ఇటీవల డ్రగ్స్, గంజాయి కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇది చూసిన ఎస్పీ రోహిత్ రాజు.. ఇదిలాగే కొనసాగితే తదుపరి తరం ప్రమాదంలో పడుతుంది అన్న ఆలోచనతోనే 'చైతన్యం' అనే యాత్రకు శ్రీకారం చుట్టారు. చట్టం కఠినంగా ఉంటే సరిపోదు, మనసు మారాలి. ప్రజల్లో చైతన్యం లేకపోతే మత్తు వ్యసనాన్ని ఆపడం అసాధ్యం అని గ్రహించిన అయన ఈ వినూత్న ఆలోచనను యుద్ధ ప్రాతిపదకన చేపట్టారు.




### ప్రజా భాగస్వామ్యమే చైతన్య బలం..

'చైతన్యం' కార్యక్రమం కేవలం పోలీస్ వ్యవస్థ పరిమితుల్లో ఉండకూడదన్న ఉద్దేశంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజల భాగస్వామ్యాన్ని కేంద్ర బిందువుగా తీసుకున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు, యువజన సంఘాలు, మహిళా మండళ్లు, ఎన్జీవోలు మొదలైనవన్నీ ఈ ఉద్యమంలో భాగమవుతున్నాయి. ప్రతి మండలంలో పోలీస్ అధికారులు, అధ్యాపకులు, స్థానిక నాయకులు, విద్యార్థులు కలిసి మత్తు వ్యసనాలపై అవగాహన ర్యాలీలు, పోస్టర్ క్యాంపెయిన్లు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. "డోంట్ బి సైలెంట్ ఆన్ డ్రగ్స్.. ఫైట్ అగెనెస్ట్ డ్రగ్స్" (మత్తు పదార్థాలపై మౌనంగా ఉండకండి.. వాటికి వ్యతిరేకంగా పోరాడండి) అనే సందేశంతో ఈ యాత్ర ప్రతి ఊరికి చేరేలా ప్రయత్నిస్తున్నారు. ప్రజల్లో ప్రతిఘటన స్ఫూర్తి కలిగితేనే ఈ వ్యాధిని ఆపగలమన్న నమ్మకంతో పోలీసులు కదిలారు.




### అరెస్టులు కాదు.. అవగాహన లక్ష్యం

జిల్లా ఎస్పీ అభిప్రాయం ప్రకారం, మత్తు వ్యసనం పై కేవలం కేసులు పెడితే సరిపోదు. అవగాహనతోనే మార్పు రావాలని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. అందుకే జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో 'చైతన్యం సెల్' ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇవి మత్తు వ్యసన బాధితులకు కౌన్సెలింగ్, కుటుంబాలకు మార్గనిర్దేశం, డీ-అడిక్షన్ సెంటర్లతో సమన్వయం వంటి సేవలను అందిస్తాయి. ఇప్పటికే మొదలైన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల స్థాయిలో "డ్రగ్ ఫ్రీ యూత్" ప్రతిజ్ఞ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కాలేజీల్లో మోటివేషనల్ టాక్స్, లఘు సినిమాల ద్వారా చైతన్యం, యువకుల అనుభవాల ఆధారంగా మార్పు, స్ఫూర్తి కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. దీంతో ఇది నెలరోజుల ప్రచారంతోనే ఆగిపోకుండా, దీర్ఘకాల ఉద్యమంగా కొనసాగించేందుకు కూడా జిల్లా పోలీసులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రతి పాఠశాలలో, ప్రతి గ్రామంలో ఈ చైతన్య జ్యోతి వెలిగించాలని నిర్ణయించారు. దీంతో మత్తు రహిత భద్రాద్రి లక్ష్యంగా ముందుకు సాగడానికి ఈ కార్యక్రమంతో తొలి అడుగు పడింది. దీంతో ఈ 'చైతన్యం' ఉద్యమం జిల్లా యువతలో ఒక కొత్త ఆలోచనకు నాంది పలకనుంది. ప్రధానంగా భవిష్యత్తును రక్షించాలంటే మత్తు వైపు నుండి మనసు మారాల్సిందే అని ఈ ఉద్యమం బోధిస్తోంది. మత్తు వ్యసనాల బంధనాల నుండి బయటపడుతూ.. కుటుంబాలు, విద్యార్థులు, సమాజం మళ్లీ సజీవంగా మారే దిశగా రోహిత్ రాజు ఆరంభించిన ఈ "చైతన్యం" యాత్ర, భద్రాద్రి జిల్లాకు ఒక కొత్త సామాజిక మేలుకు ఆరంభ బిందువుగా నిలుస్తోంది.






## గంజాయి నిర్మూలనకు ప్రత్యేక నిఘా



**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** గంజాయి నిర్మూలనకు పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్ర భాను పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జగదాంబ సెంటర్ పలు దుకాణాలు, పాన్ షాపులలో విక్రాయాలు జరుపుతున్న గుట్కా, అంబర్, పాన్ మసాలా ప్యాకెట్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ గంజాయికి బానిసలై వారి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని సూచించారు. గంజాయి అమ్మకాలు, సేవించిన, రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిదంగా గుట్కా, పాన్ మసాలాలు తింటే క్యాన్సర్ బారినపడే అవకాశం ఉందని తెలిపారు. పాన్ షాపులు, దుకాణాలలో మైనర్లకు సిగరెట్, గుట్కా, పాన్ మసాలాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి రహిత సమాజం కోసం పోలీస్ శాఖ పని చేస్తుందని, దానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి, గుట్కా, పాన్ మసాలాలు అమ్మకాలు, రవాణా ఆవుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ముఖ్యంగా నార్కోటిక్ శునకం ఇల్లందులోనే ఉంటుందని, ఏ సమయంలోనైనా గంజాయి సేవిస్తున్నట్లు కానీ, నిల్వ ఉన్నట్లు సమాచారం తెలిస్తే దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరూ సహకరించి గంజాయి లేని ఇల్లందు పట్టణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐలు సూర్య, హసీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బంద్ కు అందరూ సహకరించాలి



**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై నేడు జరుప తలపెట్టిన రాష్ట్ర బంద్ కు అన్ని వర్గాల వారు సహకరించి జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకుడు గోచి కొండ సత్యనారాయణ కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడు తూ బీసీ సంఘాలతో పాటు ఇతర కుల సంఘాలు, పార్టీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, బీసీ నినాదంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలుకై పోరాడాలని, ఇప్పుడు పోతే మరల ఈ అవకాశం రాదని తెలిపారు. బీసీలందరూ ఈ బంద్ లో భాగస్వాములు కావాలని కోరారు.

## తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




**పిన పాక, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై అక్టోబర్ 6, 2025న సుప్రీంకోర్టులో జరిగిన దాడిని తీవ్రంగా ఖ ండిస్తున్నామ ని ఎమ్మార్పీఎస్ నాయకులు వల్లేపోగు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పిన పాక మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు, బీసీ సంఘాల నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ గోపాల కృష్ణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దాడి సంఘటనను గర్హనీయమైన చర్యగా అభివర్ణిస్తూ, దాడి చేసిన వ్యక్తికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపతి, వల్లేపోగు రాము, సోంపల్లి ముతేష్, తదితరు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న అటవీ సంపద

- ప్లాంటేషన్లో నరికిన జామాయిల్ చెట్లు.
- ఓ పామాయిల్ తోటలో దాచిన 150 కర్రలు. అధికారులు గుర్తింపు
- అధికారులకు అంతా తెలిసే జరుగుతోందా?





**జూలూరుపాడు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ జామాయిల్ ప్లాంటేషన్ ఉంది. గురువారం అక్రమంగా జామాయిల్ చెట్లను నరికించి ట్రాక్టర్లు తీసుకు వెళుతున్న విషయాన్ని స్థానికులు గుర్తించారు అయితే ఈ విషయం స్థానికులు తెలవడంతో జామాయిల్ కర్రలను అనంతారం రైతు పామ్ ఆయిల్ తోటలో దాచి పెట్టారు. ఆ నోట ఈ నోట అందరికీ తెలవడంతో విషయం ఫారెస్ట్ అధికారి నాజర్ కుతెలిసింది విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారి పామాయిల్ తోటల్లో దాచిన 150 జామాయిల్ కర్రలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సదరు ఫారెస్ట్ అధికారి ప్లాంటేషన్ ఏరియాకు వెళ్లి ప్లాంటేషన్ లో నరికిన జామాయిల్ మొదళ్లను కొలిచి లెక్కించారు అయితే సదరు డిఆర్ఓ తనకు విషయం స్థానికుల ద్వారా తెలిసిందని నరికిన వ్యక్తిని గుర్తించామని కర్రలను స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు విషయం తెలియజేసావని అన్నారు.

### గుట్టుగా గత కొంతకాలంగా జరుగుతోందా?

అయితే ప్లాంటేషన్లో గతంలో నరికిన చెట్ల మోడుల నుంచి కొత్తగా ఈఇగుళ్ళు రావడంతో ఈ వ్యాపారం గత కొంతకాలంగా సాగుకుందా అనే అనుమానం జరుగుతోంది. ఊరికి కూత వేటు దూరంలో ఉన్న ఈ ప్లాంటేషన్ లో జామాయిల్ కర్రలు నరకడం అధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది అయితే కర్రలను కొంతమంది నూతనఇండ్ల నిర్మాణంలో సపోర్ట్ కోసం అమ్ముకుంటున్నారు అని వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు ట్రాక్టర్ పై జామాయిల్ కర్రలను తీసుకువెళుతూ సానుకూల కంటపడడంతో విషయం బయటికి వచ్చింది.

### అధికారుల చోద్యం

అయితే ప్లాంటేషన్లు ఇన్ని చెట్లను నరకడం అంటే అధికారులకు తెలిసే జరుగుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి సుమారు 150 చెట్లను నరకడం వెనుక ఎవరి హస్తమైన ఉందా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ప్లాంటేషన్లో గతంలో నరికిన చెట్ల మోడుల నుంచిఏ కొత్తగాఇగుర్లు రావడం ను బట్టి చూస్తే ఈ తతంగం అంత ఎప్పటినుంచో జరుగుతుం దే అనుమానం కలుగును తప్పదు. అయితే గతంలో నరికిన వాళ్ళ పై కేసు నమోదు చేశామంటున్నారు ఫారెస్ట్ అధికారులు ఎన్ని కేసులు నమోదు చేశారనేది తెలియడం లేదు.

### ఫారెస్ట్ అధికారుల వాదాన

అయితే ఈ విషయమై డిప్యూటీ రేంజ్ అధికారి నాజర్ ను వివరణ అడగగా రైతులు వారి అవసరాల కోసం ఒకటి రెండు కర్రలను నరుకుతుంటారే తప్పా ఇంత పెద్ద మొత్తంలో జరగడం ఇదేఉ మొదటి సారి అని అయితే జామాయిల్ చెట్లను నరికిన వ్యక్తిని గుర్తించామని 150 చెట్ల కర్రలను స్వాధీనం చేసుకున్నామని . నరికిన వ్యక్తి తన సొంత అవసరాలకు ఉపయోగిస్తున్నాడా లేదా ఎవరికైనా అమ్ముతున్నారనేవిషయాలు విచారణలో బయటపడతాయని ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియజేశామనీఅన్నారు.

## "చైతన్యం" కార్యక్రమం లో భాగంగా పాన్ షాపులపై తనిఖీలు

- ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ నియంత్రణ చర్యలు




**పినపాక, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా ప్రారంభించిన "చైతన్యం" కార్యక్రమం యొక్క భాగంగా, పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో పాన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశం గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల విక్రయాన్ని నిరోధించడమే. ఈ తనిఖీల్లో పోలీస్ బృందాలు పాన్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉంచబడిన ఏవైనా డ్రగ్స్, గంజాయి లేదా మత్తు పదార్థాల కోసం విస్తృతంగా జాలీచేసి పరిశీలించాయి. నిర్దిష్ట సమాచారంపై చర్యలు తీసుకొని సంబంధితులపై కేసులు నమోదు చేయడానికి చర్యలు చేపట్టారు. పౌరుల భద్రత మరియు యువత భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ రకమైన కార్యక్రమాలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** పట్టణంలోని మొహల్లా నెంబర్ 16 ప్రభుత్వ పాఠశాలలో 1983-84 వ సంవత్సరంలో 7వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు శుక్రవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. అనంతరం విద్య నేర్పిన గురువులను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## కృష్ణసాగర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**బూర్గంపహాడ్, అక్టోబర్17, (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కృష్ణ సాగర్ నుంచి 9 మంది విద్యార్థులు ఎస్ జిఎఫ్ అండర్-19 రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని కృష్ణ సాగర్ కళాశాల ప్రిన్సిపాల్ మెండెం దేవదాస్ శుక్రవారం తెలిపారు. అంతర్ జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్, హాకీ, హ్యాండ్ బాల్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరిచారని కొనియాడారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్సీవోల సహకారం, ఉపాధ్యాయుల కృషివల్లే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా క్రీడలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# భద్రాచలం గిరిజన గురుకుల బాలిక ఆత్మహత్యాయత్నంపై ప్రిన్సిపల్, అధ్యాపకుల ప్రమేయం లేదు : ఆర్సీఓ


**భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి :** అక్టోబర్ 15న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, భద్రాచలం పరిధిలో జరిగిన సంఘటనపై అధికారిక వివరణ ఆర్ సి ఓ విడుదల చేసారు . మహబూబాబాద్ మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన ఎం. తులసి, ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ విద్యార్థిని, దసరా సెలవుల సందర్భంగా స్వగ్రామానికి వెళ్లి అక్టోబర్ 8న తల్లితో జరిగిన వాగ్వాదం తరువాత కళాశాలకు తిరిగి వచ్చిందని గురుకులం ఆర్సీఓ అరుణకుమారి తెలిపారు.

తల్లితో జరిగిన గొడవ కారణంగా మనస్థాపానికి గురై, తులసి ఇంటి వద్ద ఎలుకల మందును టమాటాలో కలిపి కొంత తీసుకున్నట్లు, తరువాత వికారం రావడంతో నోటిని కడిగి మిగిలిన మందును తన బ్యాగులో దాచుకుందని తెలిపారు. తండ్రి కళాశాలకు వెళ్ళమని చెప్పడంతో ఆమె తిరిగి హాస్టల్‌కు వచ్చిందని వివరించారు.

కళాశాలలో తను చదివే గ్రామానికి చెందిన విద్యార్థినులు సరైనంగా మాట్లాడకపోవడంతో, ఇప్పటికే ఉన్న మనోవేదన మరింత పెరిగి, తులసి తన వద్ద దాచుకున్న ఎలుకల మందును తిరిగి తీసుకున్నట్లు తెలిపారు. రాత్రిపూట ఆమెకు కడుపు నొప్పి రావడంతో ఏఎన్ఎంను సంప్రదించగా, ఆమెను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారని పేర్కొన్నారు. తరువాత తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఆమెను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి



రిఫర్ చేసినట్లు తెలిపారు. తులసి స్వయంగా తన వాంగ్మూలంలో తల్లితో గొడవలు మరియు స్నేహితుల నిర్లక్ష్యం కారణంగా మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసినట్లు వెల్లడించిందని ఆర్సీఓ తెలిపారు. ఈ ఘటనలో ప్రిన్సిపాల్ లేదా అధ్యాపకుల ఎటువంటి ప్రమేయం లేదని స్పష్టం చేశారు. గురుకులం విద్యా ప్రమాణాల విషయానికి వస్తే, ఈ కళాశాలలో విద్యార్థినులు నీట్, జేఈఈ కోచింగ్‌లు తీసుకుంటూ, ఎంసెట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. 2024లో ముగ్గురు విద్యార్థినులు ఐఐటీల్లో, ముగ్గురు ఇతర ప్రతిష్టాత్మక కోర్సుల్లో, 2025లో ఇద్దరు ఐఐటీల్లో, ఒకరు నీట్,



నలుగురు ఇతర ప్రతిష్టాత్మక కళాశాలల్లో సీట్లు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థినుల భవిష్యత్తు కోసం ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఎంతో శ్రద్ధగా పనిచేస్తున్నారని ఆర్సీఓ అరుణకుమారి తెలిపారు.

## ఈనెల 18వ తేదీన బీసీలు తలపెట్టిన తెలంగాణ బంద్ ను జయప్రదం చేయండి

- జీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో – లక్కినేని సురేందర్రావు



**టేకులపల్లి, అక్టోబర్17, ప్రజాజ్యోతి:** ఈనెల 18వ తేదీన బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ బంద్ను జయప్రదం చేయాలని లక్కినేని సురేందర్రావు పిలుపునిచ్చారు.టేకులపల్లిలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో లక్కినేని సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 65 శాతం వెనుకబడిన వర్గాల ప్రజలు ఉన్నారని గతంలోని ప్రభుత్వాలు ఏ బీసీల రిజర్వేషన్ గురించి పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దీనిని పెడచెవిన పెట్టిందన్నారు.బీసీలు తలపెట్టిన బంద్ కు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని లక్కినేని సురేందర్రావు కోరారు.ఈ కార్యక్రమంలో గుండా నరసింహారావు, లక్ష్మయ్య, ధర్మపురి వీరబ్రహ్మాచారి, వీరన్న, దామోదర్,బోడ బాలు,బొమ్మర్ల వరప్రసాద్, ఇస్లావత్ రెడ్డినాయక్, బోడ పుణ్య నాయక్,శివ, రామస్వామి, సురేష్, తిరుపతి, చిక్కవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత





**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి, ఏపీలోని రిపోర్టర్ల మీద అక్రమ కేసులను ఎత్తివేయాలని శుక్రవారం జేకే కాలనీ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజేష్‌మాట్లాడుతూ పాలకులు నిజాలను రాస్తే సహించలేని స్థితికి చేరుకున్నారని విమర్శించారు. అక్రమ కేసులతో మీడియాను కట్టడి చేయాలనుకోవడం అవివేకమన్నాడు. మీడియాను కట్టడి చేయాలని చూసిన ఏ పాలకులు మనుగడ సాగించలేకపోయారని స్పష్టం చేశారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందుంచే పత్రికల పట్ల నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పత్రికపై గత కొంతకాలంగా సాగిస్తున్న వేధింపులు, విలేకరుల మీద అక్రమ కేసులను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులంతా ఇలాంటి సంఘటనలను వ్యతిరేకిస్తూ ఐక్యతను చాటాలని కోరారు. అనంతరం సాక్షి జర్నలిస్ట్ ఇల్లందుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం గత కొంతకాలంగా సాక్షి దినపత్రిక మీద కక్ష కట్టిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో అక్కడి పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. పత్రికలు వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న క్రమంలో సాక్షి విలేకరులపై అక్రమ కేసులు బనయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎడిటర్ ధనుంజయ రెడ్డి, రిపోర్టర్ల మీద కొనసాగుతున్న అక్రమ కేసులు, వేధింపులను తక్షణమే విడనాడాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రావణ్ కుమార్ రెడ్డి, వేముల రాజు, పాషా, బత్తుల రాధాకృష్ణ, మాటేటి మధు, సరికొండ ప్రసాద్, ఆవుల భాస్కర్, గౌరీశెట్టి విజ్ఞాన్, చాంద్, గుగులోత్ రాజేష్, ఏఎస్ రావు, గుడివాడ శ్రీనివాస్, రమణ, ఎస్ఎల్ ముత్యం, డానియల్, దారావత్ వీరన్న, శివ, కోర్లపాటి కిరణ్, చీకుర్తి కుమార్, యూనిస్, కడారి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో క్షేత్ర దినోత్సవం



**బూర్గంపహాడ్,అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి ):** మండలంలోని మోరంపల్లి బంజర గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వరి పంటలో డబ్ల్యూ జి యల్ 44 సిద్ధిరకం పై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టీ.భరత్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా క్వాలిటీ సీడ్ ఫర్ విలేజ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రం మొత్తం లో నిర్వహించి దానిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరి రకాలు డబ్ల్యు జి యల్ 44 మరియు డబ్ల్యూ జి ఎల్ 1537, పెసరలో ఎంజిజి 295 రైతులకు 834 కిట్లను అందించడంలో కృషి విజ్ఞాన కేంద్రం కిలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.వరిలో చీడ పీడల యాజమాన్యం గురించి నేరుగా వెదజల్లే పద్ధతుల గురించి వివరించారు.అనంతరం డబ్ల్యూ జి యల్ 44 సిద్ధిరకం వేసిన క్షేత్రాన్ని స్థానిక రైతులతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమ శరత్ చంద్ర, ఏఈఓ వైష్ణవి,రైతులు కైపు సుబ్బిరామిరెడ్డి,బత్తుల రామకొండా రెడ్డి,గాదె నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## మేఘనకు ఘనంగా సన్మానం



**బూర్గంపహాడ్,అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సుంకర మేఘన ఎన్ఈఈటి పరీక్షలో అర్హత సాధించి కన్వీనర్ కోట కింద ఉచిత ఎంబీబీఎస్ సీటును మహావీర్ వైద్య కళాశాల హైదరాబాద్ నందు పొందారు. ప్రిన్సిపల్ చిన్యా ఆధ్వర్యంలో మేఘన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేఘన నిరంతర సాధనకు ప్రతీక, రోజువారి క్రమధ్యమైన పఠనంతో ఏ లక్ష్యమైన సాధించవచ్చు అని ఆమె నిరూపించిందని తెలిపారు. భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే ఉత్తమ వైద్యురాలిగా ఎదగాలని కోరారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ టేకు కలప పట్టివేత



**చర్ల, అక్టోబర్ 17:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం రాత్రి మండల సమీపంలో ఉన్న ఛత్తీస్గడ్ బీజాపూర్ జిల్లా మజ్జురు కొత్తపల్లి నుండి సుబ్బంపేట మీదుగా అక్రమంగా టేకు కలపను గోదావరి అవతల ఒడ్డుకు ట్రాక్టర్ తో తరలిస్తున్నారన్న సమాచారంతో చర్ల ,ములుగు అటవీ శాఖ అధికారులు టేకు కలపను పట్టుకున్నారు.ఫారెస్ట్ అధికారులను చూసిన స్మగ్లర్లు ట్రాక్టర్ ని టేకు కలపని వదిలేసి పారిపోయారు. అటవీశాఖ అధికారులు కలపతోపాటు స్మగ్లింగ్ చేస్తున్న ట్రాక్టర్ ని చర్ల మండలంలోని ఫారెస్ట్ కార్యాలయంకి తరలించారు. ఈ సందర్భంగా వద్దిపేట ఫారెస్ట్ అధికారి రాజేష్ మాట్లాడుతూ గురువారం రాత్రి సుబ్బంపేట గోదావరి నుంచి అక్రమంగా కలపను తరలిస్తున్నారన్న సమాచారంతో అటవీ శాఖ సిబ్బంది అందరము వెళ్లి టేకు కలపను పట్టుకోవడం జరిగిందని అన్నారు .పట్టుబడిన టేకు కలప విలువ రెండు లక్షల రూపాయలు పైన ఉన్న పదకొండు టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నాం అని ఎవరైనా అక్రమంగా కలపను తరలిస్తే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అటవీ శాఖ సంబంధించిన చర్యలు తీసుకోబడతాయని కావున అక్రమంగా ఎవరు కలపను తరలించవద్దని అన్నారు . అటవీశాఖ అధికారి రాజేష్ ,బాలాజీ బి ఎఫ్ ఓ ,సిబ్బంది పాల్గొన్నారు .

## చర్ల లో ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబ్లు ఆకస్మిక తనిఖీలు



**చర్ల, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబ్లు లను ఏడీఎంహెచ్వో డాక్టర్ సైదులు ఆకస్మిక తనిఖీ చేసారు . ఈ సందర్భగా చర్ల మండలంలోని సత్యనారాయణపురం పిహెచ్సి, సిహెచ్ సి సందర్శించి పిహెచ్సిలోని రికార్డులను రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులను నడుపుతున్న డాక్టర్లు అర్హతకు మించి వైద్యం చేయరాదని రోగులకు సంబంధించిన ఇతర టెస్టులు నిర్వహించే ల్యాబ్ లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూచించిన ధరల ప్రకారమే టెస్టులు నిర్వహించి రోగుల నుండి డబ్బులు వసూలు చేయాలని అన్నారు. ప్రతి ల్యాబ్ దగ్గర వివిధ టెస్టులకు సంబంధించిన ధరల పట్టిక తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను ఇష్టానుసారంగా ఇతర టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు రెఫర్ చేయకూడదని ప్రతి టెస్టు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జరగాలని అన్నారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతం గిరిజన గ్రామాల నుండి వచ్చే గిరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాలు తగ్గుముఖం పట్టిన సీజనల్ వ్యాధులు ప్రభలతునే ఉన్నాయని అందుకు పీహెచ్సీలలో సరిపడా మందులు ఉంచుకోవాలని సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ల్యాబ్ ను సీజ్ చేసి, కొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాయం శ్రీనివాస్, డాక్టర్లు శ్రీధర్, నగేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనవాసీకి బియ్యం వితరణ



**చర్ల, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** చర్ల మండలంలో శుక్రవారం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం కు పలువురు దాతలు వితరణలను అందచేసారు. దుమ్ముగూడెం మండలం డి కొత్తగూడెం గ్రామానికి చెందిన కారం రమేష్ – రజని దంపతుల కుమార్తె శ్లేష్ట శ్రేతశ్రీ నాలుగవ జన్మదినం సందర్భంగా విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, పండ్లు, స్వీట్స్, కూరగాయలను పంపిణీ చేయగా, రాహుల్ విజ్ఞాన్ ఉపాధ్యాయురాలు పసుపులేటి కోమల – భాణుల కుమారుడు హనీష్ జన్మదినం సందర్భంగా రూ. 2 వేల నగదు, పండ్లను అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు, ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలతలు మాట్లాడారు. విద్యార్థుల చదువులకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియచేసారు. విద్యార్థుల భవిష్యత్ కు పునాదులు వేసే కార్యక్రమంలో బాగస్వాములు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు సైతం ఇటువంటి ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. చదువుపై దృష్టిసారించి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో నిలయ కమిటీ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యురాలు పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, దుమ్ముగూడెం వనవాసీ మండల సహప్రముఖ్ కారం శేఖర్, కారం రమేష్ కారం రజని, పసుపులేటి కోమల, రవ్వ ఇందుమతి, కలం జ్యోతి, వివిద గ్రామాలకు చెందిన ఆచార్యులు పాల్గొన్నారు.

# పలు హోల్ సేల్ కిరాణం, బడ్డీ దుకాణాలలో తనిఖీలు



**టేకులపల్లి అక్టోబర్17, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టేకులపల్లి మండల కేంద్రంలోని పలు హోల్ సేల్ కిరాణం, బడ్డీ దుకాణాలలో సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం పలు దుకాణాలలో నిషేధిత పొగాకు ఉత్పత్తులను,గంజాయిని పాన్ చాక్లెట్లు ప్యాకెట్ల రూపంలో అమ్మే అవకాశం ఉన్నందువలన ముందస్తు జాగ్రత్తగా పాన్ షాపులను, పలు హోల్సేల్ కిరాణాలను, దుకాణాలను తనిఖీ చేసిన సీఐ బత్తుల సత్యనారాయణ,టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్సై పీ. శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. సీఐ,ఎస్ ఐ మాట్లాడుతూ షాప్ లలో గుట్కా, తంబాకు, కైని ఉత్పత్తులను వినియో గించకూడదని వారు హెచ్చరించారు.మాదకద్రవ్యాలు,గుట్కా,పాన్ మసాలా, అంబాకు, మత్తు మందులు కుటుంబాలను,ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందన్నారు.అవ గాహన అత్యావశ్యమన్నారు. ఆరోగ్యమే మహా భాగమని, దాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం అని వారు అన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు మందులు ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీయడమే కాకుండాఆ ర్థిక ంగా, మాన సిక ంగా కుటుంబాలను నాశనం చేస్తుందన్నారు. బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు. గుట్కా,తంబాకు అలవాటైన మనిషి తప్పక క్యాన్సర్ బారిన పడతాడని, కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని ఆయన పేర్కొన్నారు. స్టైల్, ఎంజాయ్మెంట్ కోసం యువత పక్కదారి పడుతూ వారికీ ఉద్యోగ అవకాశాలకు దూర మవుతున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. గంజాయి, గుట్కా,తంబాకు, పాన్ మసాలా అలాంటివన్నీ మనిషి జీవితాన్ని అంధకారంలో నెట్టివేస్తుంది.ఇది తెలుసుకుంటే మీ కుటుంబంతో హాయిగా ఉండొచ్చని వారు తెలిపారు. కొన్ని నిర్మాణ ప్రదేశాలు సమ్మక్క గద్దెల వద్ద, సంత ప్రాంగణం, బేతంపూడి బీటీ రోడ్డు, మరి కొన్ని ప్రదేశాలలో తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వలస గిరిజనుల దాడితో అటవీ శాఖ అధికారుల కు గాయాలు

- **-వజ్రం భీమరాజు అనే గిరిజనుడు వేట కొడవళ్ళతో ఫారెస్ట్ అధికారులపై దాడి కరకగూడెం మండలంలో ఉద్రిక్తత**





**పినపాక,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి ):** కరకగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోడు భూములపై సాగు వివాదాలు మరోసారి ఉద్రిక్తతకు దారితీశాయి. శుక్రవారం కరకగూడెం మండలం అశ్వాపురంపాడు అటవీ ప్రాంతంలో వలస గిరిజనులు వేట కొడవళ్ళతో అటవీశాఖ అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సెక్షన్ ఆఫీసర్ గోవిందు, బీట్ ఆఫీసర్ కోటి స్వల్పంగా గాయపడ్డారు. వారు తక్కువ ప్రాణాపాయంతో బయటపడినప్పటికీ, సంఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

- **పరిస్థితుల నేపథ్యం**

వన్యప్రాంతాల్లో వలస గిరిజనులు పోడు భూముల్లో సాగు చేసుకుంటూ జీవించడంలో భాగంగా తరచూ అటవీశాఖతో వివాదాలు తలెత్తుతున్నాయి. ఇటీవలి కాలంలో అటవీ శాఖ పలు ప్రాంతాల్లో ఆక్రమణ తొలగింపు చర్యలు చేపట్టడంతో వలస గిరిజనుల్లో అసంతృప్తి పెరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం అటవీ అధికారులు కరకగూడెం మండలం అశ్వాపురంపాడు అటవీ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తుండగా, కొందరు గిరిజనులు వేట కొడవళ్ళతో వారిపై దాడి చేశారు.

- **దాడి వివరాలు**

వన్యప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ సిబ్బందిపై వజ్రం భీమరాజు అనే గిరిజనుడు వేట కొడవళ్లు చేతబట్టి దాడికి పాల్పడ్డాడు. అతనితో పాటు మరికొంతమంది కూడా అధికారులను బెదిరించినట్లు సమాచారం. ఈ దాడిలో గోవిందు, కోటి అనే ఫారెస్ట్ సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే వారు స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

- **అధికారుల స్పందన**

ఈ దాడిని అటవీ శాఖ తీవ్రంగా ఖండించింది. దాడి చేసిన వజ్రం భీమరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు డిమాండ్ చేస్తున్నారు. అటవీశాఖ అధికారుల మీద దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసే అవకాశం ఉంది. ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, ఫారెస్ట్ సిబ్బందికి రక్షణ కల్పించేందుకు పోలీసు విభాగంతో సమన్వయం పెంచతామని అధికారులు వెల్లడించారు.

- **ప్రస్తుత పరిస్థితి**

ఘటన తర్వాత గ్రామంలో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. పోలీస్ బలగాలు ముందస్తు చర్యలుగా మొహరించబడ్డాయి. వలస గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## పడిపోతున్న పత్తి ధరలను నియంత్రించండి

- **మద్దతు ధరపైనా రైతుల అసంతృప్తి**
- **మండల వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం అందజేత**
- **లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుల డిమాండ్**



**టేకులపల్లి,అక్టోబర్17, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో అన్ని ప్రాంతాల పత్తిధరలు క్వింటాలుకు రూ.8010నుండి రూ.5400కుపడిపోయాయని,పత్తి మార్కెట్ కు, ప్రైవేటు వ్యాపారాలు వద్ద వస్తున్న తరుణంలో ధరల తగ్గుదలను ప్రభుత్వం నియంత్రించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య లాలునాయక్ డిమాండ్ చేశారు. టేకులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్లో మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ కు లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య లాలు నాయక్,మండల అధ్యక్షులు మూడు హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఇష్టానుసారంగా ప్రైవేటు వ్యాపారులు పత్తి కొనుగోలు చేస్తున్నారు అని వారు ఆరోపించారు.ఇష్టారాజ్యముగా వ్యాపారం చేసుకున్న వారిని పట్టించుకోని నాథుడే లేరని వారు అన్నారు. ఈ ఏడాది కఠిన వాతావరణ పరిస్థితులు, పెరిగిన ఎరువుల, పురుగుమందుల ధరలు రైతులపై తీవ్రమైన భారం పడ్డాయని వారు అన్నారు. ప్రత్యేకంగా పత్తి పంట సాగు చేస్తున్న చిన్న, మధ్యతరగతి రైతులు ఉత్పత్తి వ్యయాలు అధికంగా ఉండటంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు.అధిక వర్షాలు వల్ల పత్తి దెబ్బ తీయడం వల్ల ప్రస్తుత మార్కెట్ ధర రైతులకీ సరిపడదని, పత్తి క్వింటాకు రూ.12,000 మద్దతు ధరను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.రైతుల కష్టాన్ని గుర్తించి,ఆరు కాలం చెమటోడ్చి పండించిన నాణ్యమైన పత్తికి గిట్టుబాటు ధర అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.మండల వ్యవసాయ శాఖ అధికారి అయిన పై అధికారులైన చొరవ చూపి పత్తికి గిట్టుబాటు ధర అందించే విధంగా చూడాలని లంబాడి హక్కుల పోరాట సమితి రైతులతో కలిసి అధికారం వేడుకున్నారు.పత్తి పంటను గిట్టుబాటు ధర కల్పించడం లేక దళారు చేతుల్లో రైతులు మోస పోతున్నారు అని వారు ఆరోపించారు.సీసీఐ మద్దత్తు ధర తో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించపోతే రైతులు నష్ట పోతారని అన్నారు.పత్తి మద్దత్తు ధరకు ముందే దళారు చేతుల్లో మోసపోతున్నారు అని వారు ఆరోపించారు. కనీసం మద్దతు ధరకు లేకపోతే రాబోయే రోజుల్లో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని వారు తెలిపారు.ఈకార్యక్రమం గుగులోత్ మాను,బానోత్ కృష్ణ, ఇస్లావత్ జగన్నా, బోడ మంచ,భూక్య బాలాజీ,భూక్యా వీరు,భూక్య మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనలను మరింత ఉధృతం చేస్తాం..

- సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



**భద్రాచలం, అక్టోబరు 17,ప్రజాజ్యోతి :** గత 37 రోజులుగా కొనసాగుతున్న హాస్టల్ వర్కర్ల సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి ఈ నెల 20వ తేదీ లోపు ప్రస్తుతం కొనసాగుతున్న వర్కర్లందరూ విధుల్లో చేరకపోతే కొత్త వారిని విధుల్లోకి తీసుకునేందుకు ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఐటీడీఏ పీవో బి.రాహుల్ గురువారం హాస్టల్ వార్డెన్లు, హెచ్ఎంలతో జరిగిన సమావేశంలో ఈ మేరకు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. 20వ తేదీ తరువాత ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ముందుకు వెళ్లాలని, పాత వారి విషయంలో డిమాండ్లను నెరవేర్చే అవకాశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండానే కొత్తవారిని తీసుకునేలా పరిశీలిసుతన్నారని హాస్టల్ వర్కర్ల జేఏసీ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతో సమ్మెను మరింత ఉధృతం చేసేందుకు హాస్టల్ వర్కర్ల జేఏసీ నాయకులు నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు క్యాంపు కార్యాలయం వద్ద నిరవధిక ధర్నాను ప్రారంభించారు. ఈ ధర్నాను సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల వేతనాలు తగ్గించటం చట్ట వ్యతిరేకమని దేశ చరిత్రలో ఇటువంటి దుర్మార్గం ఎప్పుడు జరగలేదని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వమైనా జీతం పెంచుతుంది గాని తగ్గించడం ఏమిటని విమర్శించారు హాస్టల్ వర్కర్ల సమ్మెకు తాము అండగా ఉంటామని అన్నారు. హాస్టళ్ల ముందు ధర్నాలు చేసినా, ఐటీడీఏ ముట్టడించినా, 72 గంటలు వంటావార్పు నిర్వహించినా, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను పలుమార్లు కలిసినా, మంత్రులను కలిసినా, విద్యార్థులు 37 రోజులుగా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వంలో ఏ మాత్రం చలనం లేదన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు పోటీలు పడి తమ ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప హాస్టల్ వర్కర్ల సమస్యను గాలికొదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు దిగి రాకపోతే ఇతర సంఘాల మద్దతుతో ప్రజాప్రతినిధుల ఇండ్లను సైతం సీఐటీయూ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సిఐటియు నాయకులు నాగేశ్వరరావు హీరాలాల్ గిరి ఈశ్వర్ మంగి లాల్ జలంధర్ జయ కౌసల్య రామ కల మోహన్ అనంతరాములు నరసింహారావు వెంకటేశ్వర్లు పండ మంగమ్మ తదితరులతోపాటు వందలాది మంది హాస్టల్ వర్కర్లు పాల్గొన్నారు.

## దీపావళి మెగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



**పినపాక,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):** భద్రాద్రికొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, గోపాలరావుపేట గ్రామంలో దీపావళి సందర్భంగా మెగా వాలీ బాల్ టోర్నమెంట్ ను శుక్రవారం నాడు నిర్వాహకులు ఆరంభించారు . భద్రాద్రికొత్తగూడెం మరియు ములుగు రెండు జిల్లాల స్థాయిలో నిర్వహించే ఈ మెగా టోర్నమెంటుకు ముఖ్య అతిథిగా పినపాక మండల తహసీల్దార్ గొంది గోపాలకృష్ణ పాల్గొని రిబ్బన్ కట్ చేసి వాలీబాల్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ... క్రీడలు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం అన్నారు. క్రీడలు ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసాన్ని, ఏకాగ్రతను పెంచి, సామాజిక నైపుణ్యాలను మెరుగు పరుస్తాయని తెలిపారు. వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తున్న గోపాలరావుపేట యూత్ ను తహసీల్దార్ ఈ సందర్భంగా అభినందించారు.ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల స్థాయిలో నిర్వహించే ఈ టోర్నమెంట్ కి 50 కి పైగా టీమ్ లు హాజరయ్యాయి. విజేతలకు ప్రథమ బహుమతి రూ.30,000, ద్వితీయ బహుమతి రూ. 20,000, తృతీయ బహుమతి రూ.10,000 లతో పాటుగా షీల్డ్ లు అందిస్తామని టోర్నీ నిర్వాహకులు గోపాలరావుపేట యూత్ తెలిపారు. టోర్నీ ప్రారంభానికి మండల తహసీల్దార్ తో పాటుగా మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాధం. రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, వివిధ పార్టీల నాయకులు, పాత్రికేయులు,స్థానిక ప్రజలు,క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## బంద్ ను విజయవంతం చేయండి

- పట్టణ ప్రజలకు బీఆర్ఎస్ పిలుపు



**భద్రాచలం, అక్టోబరు 17, ప్రజాజ్యోతి :** నేడు రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీ సంఘాల రాష్ట్ర బంద్ కు ప్రజలందరూ సహకరించాలని బీఆర్ఎస్ మండల కన్వీనరు ఆరోజు సునీల్ కుమార్, కో కన్వీనరు రేపాక పూర్ణచంద్రరావులు పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచలంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం జీవోల పేరుతో బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తుందని తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. న్యాయస్థానాల ద్వారా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని – ప్రభుత్వంకు వ్యతిరేకంగా జరిగే బీసీ సంఘాల తెలంగాణ బంద్ కు వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## 2న జగన్మోహిని అలంకారంలో రామయ్య

- 10 నుంచి శ్రీరామ పునర్వసు దీక్షలు ప్రారంభం



**భద్రాచలం, అక్టోబరు 17,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో 23 నుంచి ప్రారంభమయ్యే కార్తీక మాసంను పురస్కరించుకొని రామాలయంలో వివిధ రకాల పూజలు, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించనున్నారు. కార్తీకామసంలో ప్రతి శని, ఆది, సోమవారాలతో పాటు రెండు ఏకాదశులు, ద్వాదశులు, పూర్ణిమల రోజున సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించనున్నారు. అలాగే రెండో తేదీన క్షీరాబ్ది ద్వాదశిని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి వారు జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే నవంబరు 10 నుంచి శ్రీరామ పునర్వసు దీక్షలు ప్రారంభం కానున్నాయి. –చ అలాగే ఈ నెల 28న శ్రీ విశ్వక్సేనుల వారి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు.


## నేటి నుంచి పాపికొండల యాత్ర పునః ప్రారంభం

- మూడు నెలల విరామం తరువాత మళ్లీ
- పెద్దలకు రూ.950, పిల్లలకు రూ.750గా ధరలు నిర్ణయం



**భద్రాచలం, అక్టోబరు 17,ప్రజాజ్యోతి :** ప్రకృతి ప్రేమికులు ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తున్న పాపికొండల నడుమ గోదావరి విహార యాత్ర సందడి భద్రాచలం వైపు నుంచి శనివారం నుంచి పునః ప్రారంభించనున్నారు. ఇప్పటికే రాజమండ్రి వైపు నుంచి గత శనివారం నుంచి ప్రారంభం కాగా, చింతూరు ఐటీడీఏ పీవో అనుమతి రావడంతో లాంచీ నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. ప్రతి ఏడాది దసరా సీజనకు ముందే అనుమతి వచ్చేది. కాని ఈసారి సెప్టెంబరు నెలలో అధికవర్షాలు, గోదావరి వరద ఎక్కువగా ఉండటంతో అనుమతి లభించలేదు. ద వరదలు తగ్గడంతో పర్యాటక లాంచీలు తిరిగేందుకు ఏపీలోని కాకినాడ పోర్టు, దవలేశ్వరం ప్రాజెక్టు అధికారులు ఎన్ వోసీలు మంజూరు చేశారు. భద్రాచలంకు చలికాలం సీజన్లో పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. పాపికొండలు, పర్ణశాల, మారేడుమిల్లి, కిన్నెరసాని అందాలను వీక్షించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రకృతి ప్రేమికులతో పాటు విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తూ ఉంటారు. నవంబరు, డిసెంబరు, జనవరిలో భద్రాచలంకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. పర్యాటకంపై ఎక్కువగా ఆధారపడిన భద్రాద్రివాసులకు ఈ సీజన్ ఎంతో కీలకమైంది. పాపికొండలు పేరంటాలపల్లి విహార యాత్ర మూడు నెలల తరువాత తిరిగి పునః ప్రారంభిస్తున్నారు. గోదావరిలో వరదల కారణంగా జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెల్లో లాంచీల విహారంకు అనుమతులను జూలై 11 నుంచి నిలిపివేశారు. ప్రస్తుతం ఏపీలోని శ్రీరామగిరి మండలం పోచారం నుంచి 21 బోట్లులో తెలంగాణ వైపు నుంచి వచ్చే పర్యాటకులను తీసుకెళ్లేందుకు లాంచీలను సిద్ధం చేస్తున్నారు.

## భద్రాచలం ఎఎస్పీ ఆధ్వర్యంలో బెల్టుషాపులపై దాడులు



**భద్రాచలం, అక్టోబరు 17,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో శుక్రవారం అక్రమంగా నిర్వహిస్తున్న పలు బెల్టుషాపులపై భద్రాచలం ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, బస్టాండు ఎదురుగా, చర్ల రోడ్డులోని పలు దుకాణల్లో దాడులు నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలలు, కాలనీలోని ఇళ్ల మధ్యలో, జాతీయ రహదారి పక్కనే బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో నేరుగా ఎఎస్పీ పర్యవేక్షణలోనే దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా కొందరు బెల్టుదుకాణదారులు దాడుల సమాచారం ముందుగానే తెలుసుకొని తమ దుకాణాలను మూసివేసి పరారీ అయ్యారు. ఈ దాడుల్లో ఎఎస్పీతో పాటు ఎస్సైలు శ్యాంకుమార్, సతీష్, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్



**దమ్మపేట, అక్టోబర్ 17, (ప్రజజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏ. ఐ. కే .ఎస్) దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో వరి ధాన్యం కోతల ప్రారంభం సందర్భంగా రైతుల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలంగాణా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ దొడ్డా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మండలంలోని అన్ని ప్రదేశాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తక్కువ ధరలకు ప్రయివేటు వ్యాపారులకు రైతులు తమ ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో వాగ్దానం చేసిన ప్రకారం, ప్రతి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని, అలాగే గతంలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి పెండింగ్ లో ఉన్న బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ తహశీల్దార్ భగవాన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ దొడ్డా లక్ష్మీ నారాయణ, మండల ఉపాధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు, రైతు నాయకులు రావుల శోభన్ బాబు, కొలిక్కి పోగు శ్రీనివాసరావు, చెన్నుబోయిన బ్రహ్మయ్య, తంగెళ్ళమూడి రమేష్, కొప్పుల శ్రీనివాసరావు, తంగెళ్ళమూడి నాగు, రామారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యక్తికి జైలుశిక్ష

**భద్రాచలం, అక్టోబరు 17,ప్రజాజ్యోతి :** బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో తన బడ్డీకొట్టుకు విద్యుత్తు సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇద్దరు మరణంకు కారణమైన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష, రూ.1000 జరిమాన విధిస్తూ భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయమూర్తి శివనాయక్ – శుక్రవారం తీర్పు వెల్లడించారు. 2017 జూలై 13న బడ్డికొట్టుకు విద్యుత్తు వైర్లు సరిగా లేకపోవడంతో అక్కడే ఉన్న బిక్షాటన చేస్తున్న యాచకురాలు గండి కోట ముత్యాలు, ఆమె కొడుకు రెండు సంవత్సరాల వయస్సున్న యేసురాజు విద్యుత్తు షాక్ తగిలి మృతి చెందారు. దీంతో బడ్డీ కొట్టు నిర్వాహకుడు చల్లా ఏడుకొండలపై బూర్గంపాడు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు చార్జిషీటు సమర్పించారు. వాదనలు ముగిసిన అనంతరం శుక్రవారం తీర్పును న్యాయమూర్తి వెల్లడించారు.

## మత్తు పదార్థాలపై పోలీసుల తనిఖీలు

- ఎస్పీ ఆదేశాలతో ఆకస్మిక దాడులు
- పాన్ షాప్‌ల్లో గంజాయి విక్రయాలు వద్దు
- దమ్మపేట పోలీసుల హెచ్చరిక



**దమ్మపేట, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజ్, (ఐపీఎస్) గారి ఆదేశాల మేరకు దమ్మపేట మండలంలోని పలు పాన్ షాప్‌లపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నిషేధిత మత్తు పదార్థాలు విక్రయించకూడదని షాప్ యజమానులకు పోలీసులు స్పష్టంగా హెచ్చరికలు జారీ చేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను చాక్లెట్లు లేదా సిగరెట్లు రూపంలో అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాంటి అక్రమ కార్యకలాపాలు గుర్తించినపుడు ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, యువత భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై శ్రీ సాయి కిషోర్ రెడ్డి ,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ఖండన

- దమ్మపేటలో ఎం.ఆర్.పి.ఎస్ నిరసన



**దమ్మపేట, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ భగవాన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు మాదిగ మాట్లాడుతూ, "అక్టోబర్ 7న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూలు విసరడం అనాగరిక చర్య. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తి, రాజ్యాంగ విలువల మీద దాడి. ఈ సంఘటన దేశవ్యాప్తంగా ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది," అని అన్నారు. దళితుడైన గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న విషయాన్ని కొన్ని ఆధిపత్య వర్గాలు జీర్ణించుకోలేక ఈ దాడి చేసినట్లు ఆయన అభిప్రాయపడ్డారు. దాడికి పాల్పడ్డ వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షలు విధించేలా సమగ్ర దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో గద్దలు వెంకటరమణ మాదిగ, కొలికపోగు మునసయ్య మాదిగ, కొలికపోగు రవి మాదిగ, తిరువీధుల జేమ్స్ మాదిగ, రావూరి వీరయ్య మాదిగ, రాయల పుల్లారావు మాదిగ, ప్రసాద్, వెంకటేశ్వరరావు, పార్వతి, జయమ్మ పాల్గొన్నారు.

# నరకానికిదారి ఈ రహదారి!

- అసంపూర్తిగా ఉన్న రోడ్ల విస్తరణ పనులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు







**అశ్వాపురం అక్టోబర్ 17, ప్రజా జ్యోతి దినపత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం లో రహదారి విస్తరణ చేయడం వల్ల ప్రయాణికులు నరకం చూస్తున్నారు. మణుగూరు అశ్వాపురం గుండా భద్రాచలం, కొత్తగూడెం రహదారి ఎట్టకేలకు విస్తరణ చేయడం తో రహదారి సమస్య పరిష్కారమైతదనుకుంటే మూడు నెలలుగా దుమ్ము దూళితో నానా ఇబ్బంది పడుతున్నారు ప్రజలు. రహదారి పనులు నత్తనడక నడవడంతో ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయవలసి వస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు.ఇది వర్షాకాలం కావడం తో కొన్ని రోజుల క్రితం పడిన వర్షాలు వల్ల రహదారి గుంతల పడడం వల్ల రహదారి గుండా బస్సులో వెళ్తున్న ప్రయాణికులు, ద్విచక్ర వాహన దారులు ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్నిచోట్ల ప్రమాదాలు జరిగి చనిపోయిన దాఖలు కూడా ఉన్నాయి. రోడ్లను తడపకపోవడం వల్ల దుమ్ము ధూళి విపరీతంగా లేచి కళ్ళల్లో పడదం వల్ల ఎదురుగా వస్తున్న వాహనం కనబడక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ట్రాఫిక్ సమస్యలు అధిగమించి ప్రయాణం సాఫీగాసాగే లక్ష్యం తో ప్రభుత్వాలు రహదారులను నిర్మించాయి. కానీ ఇప్పుడు ఆ రహదారులే సమస్యల సుడిగుండంగా మారాయి. వర్షాకాలంలో అయితే ప్రత్యేకంగా ఆ దారుల గుండా ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పట్టుకుని వెళ్లాలి. రోడ్డు విస్తరణ పేరుతో ఎక్కడికక్కడ రహదారులను పగులగొట్టి మరమ్మతులను చేపట్టారు. అదే వేగం ఆ పనులు పూర్తి చేయడంలో మాత్రం గుత్తేదారులు విఫలమవుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుంది. వర్షాకాలంలో నీళ్లు నిలిచి పోతున్నాయి. రహదారుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యంపై వాహన దారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోడ్డను తడపడం అమావాస్యకో పున్నమికో ఒకసారి తడుపుతున్నారని దీనివల్ల రోడ్డు మీద ఉన్న దుమ్ము ఇండ్లలోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. మా ఓట్లు అయితే కావాలి గాని, మా బాగోలు పాటించుకోరని పాలన తీరుపై మండల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. రోడ్లపై వందలాది వాహనాలు తిరగ దం వల్ల నడిచే వారి మీద ద్విచక్ర వాహ నం దారుల మీద దుమ్ము పడి అనేక రోగాలకు గురవుతున్నారని రోడ్ల విస్తరణ పెంచడంలో అధికారులు విఫలం అయి ప్రజలకు ఇబ్బందులు తెచ్చినరాని వాపోతున్న ప్రజలు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధూళి దుమ్ము నుంచి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బీసీ తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి – దమ్మపేట బీసీ బంధువుల పిలుపు



**దమ్మపేట, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ను రాష్ట్ర హైకోర్టు నిలిపివేసిన నేపథ్యంలో, బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు అక్టోబర్ 18వ తేదీ శనివారం రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి.ఈ బంద్‌కు అధికార పార్టీ కాంగ్రెస్‌తో పాటు అన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా మద్దతు ప్రకటించాయి. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, యువత, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, రైతులు ఈ బంద్ విజయవంతం కావడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. దమ్మపేట గ్రామంలోని బీసీ బంధువులు మాట్లాడుతూ –"బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం. కానీ హైకోర్టు ఆదేశాలతో ఈ రిజర్వేషన్లు నిలిపివేయడం నిరాశ కలిగించింది. బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఈ బంద్ అవసరం అయింది," అని తెలిపారు. "రేపు జరిగే బంద్ కార్యక్రమానికి ప్రతి బీసీ కులానికి చెందిన వ్యక్తి మాత్రమే కాకుండా, అన్ని సామాజిక వర్గాల ప్రజలు కూడా మద్దతు ఇవ్వాలి. దమ్మపేట మండల ప్రజలు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ–ప్రైవేట్ సంస్థలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీల ఐక్యతను చాటాలి," అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బంద్ విజయవంతం చేయడానికి గ్రామాల్లో, మండల కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, శాంతియుతంగా నిరసనలు, ర్యాలీలు నిర్వహించాలని బీసీ నాయకులు పిలుపునిచ్చారు.

## బీసీ వర్గాలు వెనుకబాటు తనానికి గురి



**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలు వెనుకబాటు తనానికి గురవుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు. శుక్రవారం ఇల్లందుకు వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని సిపిఎం కోరుకుంటుందని తెలిపారు. తమ పార్టీ బిజెపి వైఖరిని పూర్తిగా ఖండించడం జరుగుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి పోరాటాలు నిర్వహించాలని సూచించారు. బిజెపిని కలుపుకొని పోరాటాలు చేస్తే ఎవరికి వ్యతిరేకంగా చేస్తున్నట్లని ప్రశ్నించారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ గవర్నర్ పరిధిలో ఉందని, బిజెపి చెబితే గవర్నర్ సంతకాలు చేస్తారన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తే సిపిఎం కలిసి పనిచేస్తుందని, లేదంటే సిపిఎంతో కలిసి వచ్చే వారితో పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. నేడు ధరలను ఉన్న రాష్ట్ర బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేష్, జిల్లా నాయకుడు నభి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అరాచకం సృష్టిస్తున్నారు

- నిజాలు రాస్తే...కేసులు పెడతారా
- పత్రికా స్వేచ్ఛను కాపాడాలి... పాత్రికేయులు, జేఏసీ నాయకులు



**అశ్వారావుపేట, అక్టోబర్ 17,ప్రజాజ్యోతి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛ కరువైందని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పత్రికలపై, పత్రికా విలేకరులపై ఈ మధ్యకాలంలో అక్రమ కేసులు బనాయిస్తోందని, అశ్వారావుపేట బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకులు పాత్రికేయులు అన్నారు. శుక్రవారం సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి తోపాటు పలువురు విలేకరులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకులు పాత్రికేయులు, పలు పార్టీల నాయకులు, నియోజకవర్గ కేంద్రంలోని వివేకానంద కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పత్రిక ద్వారా ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.రాజ్యాంగంలో ఉన్న వాక్ స్వాతంత్ర్యాన్ని కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయులపై కక్షపూరితంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్యని పత్రికా స్వేచ్ఛను కాపాడాలన్నారు. పత్రికలకు ప్రభుత్వాలు జవాబుదారిగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, పాత్రికేయులు, పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.